బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ సిటీ, జూలై 18 : లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులందరి రుణమాఫీ మొత్తం వారి ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి బ్యాంకర్లకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బ్యాంకర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీకి సంబంధించి ఈనెల 15 జీఓ జారీ చేసింది రూ. 2 లక్షల వరకు పంట రుణాలు పొందిన రైతుల రుణాలు మాఫీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ముందుగా గురు,శుక్రవారాల్లో రూ. లక్ష వరకు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. బ్యాంకర్లు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరారు. రుణమాఫీని ఇతర రుణాలకు జమ చేయకూడదన్నారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలతో రైతులు బ్యాంకులకు వచ్చినప్పుడు వారికి సాయం చేయాలని అన్నారు. పంట రుణమాఫీకి సంబంధించి సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎవరైనా రైతులు వారి పంట రుణాలకు సంబంధించి ఏమైన సందేహాలు ఉంటే కట్రోల్ రూమ్ నంబర్ 7288800023 కు ఫోన్ చేసి తెలపాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ లక్ష రూపాయల లోపు పంట రుణాలు పొందిన రైతులు జిల్లా 83,000 మంది ఉన్నారని ఇందుకు ప్రభుత్వం రూ.453 కోట్లు ఒకేసారి వారి ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. రుణాలు పొందిన రైతుల జాబితాను బ్యాంకులకు పంపించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్టీం శ్రామిక్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లా వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 6,479 కోట్ల రూపాయల రుణాల లక్ష్యాన్ని గాను 7,417 కోట్ల రూపాయల రుణాలు ఇచ్చి 115 శాతం లక్ష్యాలను సాధించడం జరిగిందని పంట రుణాల కింద 95 శాతం రుణాల లక్ష్యాలను సాధించామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ ఆలీముద్దీన్, నాబార్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వినయ్‌కుమార్,ఆర్బిఐ ఏజీఎం సాయితేజరెడ్డి తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడ బాలుడికి వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

మిర్యాలగూడ : మిర్యాలగూడకు చెందిన ఓరుగంటి పవన్‌కుమార్, రూపరేణుక దంపతుల రెండేండ్ల 8నెలల కుమారుడు రేయాన్ష్ వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సాధించాడు. రేయాన్ష్ పలు దేశాల పేర్లు, జంతువుల, పక్షుల పేర్లు, అంతరిక్షంలో ఉన్న గ్రహాల పేర్లు, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలకు సమాధానాలు, జాతీయ చిహ్నాలుకు సంబంధించి 15 నిమిషాల్లో 150 కు పైగా సమాధానాలు చెప్పి రికార్డ్ సాధించాడు. దాంతో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా గురువారం రేయాన్ష్ మెడల్, సర్టిఫికెట్ పొందాడు.

మిర్యాలగూడలో భారీగా గుట్కా పట్టివేత

మిర్యాలగూడ, జూలై 18 : మిర్యాలగూడ పట్టణంలో పోలీసులు గురువారం విస్తృతంగా తనిఖీలు చేసి రూ. 11.14లక్షల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టణంలో రెండు దుకాణాల్లో చేపట్టి దాడిలో ఓం ట్రేడర్స్‌లో రూ. 3,46,370 విలువైన గుట్కాలు, పొగాకు సంబంధిత నిషేధిత ఉత్పత్తులు, ఓంసాయి ట్రేడర్స్‌లో రూ.7,67,640 విలువైన గుట్కాలు,పాన్ మసాలాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గోపారపు రాజు, ఆకుతోట నర్సింహను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ సుధాకర్, ఎస్ఐలు శ్రీనునాయక్, రవికుమార్ ఉన్నారు.

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

పెద్దవూర, జూలై 18: మండల కేంద్రంలోని వై జంక్షన్‌లో బుధవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది. మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర రాజు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకార..ం మండలంలోని రామన్నగూడెం తండాకు చెందిన బానోవత్ నానుకు(55)కొన్నేండ్లుగా భర్తకు దూరంగా ఉంటూ వై జంక్షన్ వద్ద కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ నివాసం ఉంటుంది. గురువారం మధ్యాహ్నం వరకు కూడ బయటకు రాక పోయే సరికి నానుకు ఇంట్లో కిరాయికి ఉంటున్న మస్తాన్ ఆమె ఫోన్‌కు కాల్ చేసిన ఆమె లిఫ్ట్ చేయలేదు. దాంతో ఆమె ఇంట్లోకి వెళ్లి చూడగా అనుమానాస్పందంగా మృతి చెంది ఉంది. గమనించి పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించడంతో క్లూస్ టీం, మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర రాజు ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల ఆధారాలను సేకరించారు. స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నాగార్జున సాగర్ సీఐ బీసన్న, పెద్దవూర ఎస్ఐ పి. వీరాబాబు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నానుకు(ఫైల్)

రేషన్‌దుకాణాల్లో సోషల్ ఆడిట్

చందంపేట, జూలై 18 : మండలంలోని పెద్దమూల, చిత్రీయాల, బుడ్డోనితండా, రేకులగడ్డ, యాపలపాయతండా, గుంతల్‌తండా, ఉస్మాన్‌కుంట, యల్మలమందతో పాటు నేరేడుగొమ్ము మండలం దాసర్లపల్లి రేషన్ దుకాణాల్లో అధికారులు సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ-పాస్ మిషన్‌ను పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవరకొండ పౌర సరఫరాల శాఖ అధికారి హనుమంతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ త్వరలో సిగ్నల్ లేని రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ మిషన్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయా రేషన్ దుకాణాల్లో స్టాక్‌లను పరిశీలించారు. ఆయన వెంట టెక్నిషియన్ శ్రీనివాస్, పరమేశ్, భాషానాయక్, శంకర్, వెంకటమ్మ తదితరులున్నారు.

పెద్దమూల రేషన్ దుకాణం పరిశీలిస్తున్న హనుమంతు శ్రీనివాస్‌గౌడ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పాస్‌పోర్టు పోయినది
నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ఆరె శరన్ సింహ్మగౌడ్, తండ్రి ఆరె స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన నేను నాయొక్క పాస్‌పోర్ట్ నెంబర్ P5058217 కలదు. నేను యాదగిరిగుట్ట పట్టణంలో బైక్‌పై వెళ్తున్న సమయంలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయింది. కావున ఎవరికైన దొరికినచో ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. ఫోన్ నెంబర్ 8520006670.
NLG-

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరిన్ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | యాదగిరి : 9182777634

ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత జగదీశ్‌రెడ్డి

- జిల్లా వ్యాప్తంగా సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు
- హాలియా, దేవరకొండల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్ కుమార్

హాలియా, జూలై 18 : ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. జగదీశ్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు కేక్‌ను కట్‌చేశారు. హాలియాలోని ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కేక్ కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టడం, సాగర్ ఎడమ కాల్వ చివరిభూములకు సాగునీరు అందించడంలోనూ జగదీశ్‌రెడ్డి క్రియశీల పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండల్, మాజీ ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, పట్టణ అధికార ప్రతినిధి సురభి రాంబాబు, యూత్ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, కోప్షన్ సభ్యుడు రావులలింగయ్య పాల్గొన్నారు. అలాగే మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో హాలియాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో వర్రా వెంకట్‌రెడ్డి, ఉడ్తూరి శ్రీనివాస్‌రెడ్డి, దుబ్బ శివాజీ, బండి రమేశ్ పాల్గొన్నారు.

హాలియా: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

- చందంపేట(దేవరకొండ) : దేవరకొండలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాశ్‌గౌడ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు పాల్గొన్నారు.
- తిరుమలగిరి(సాగర్) : మండలకేంద్రంలో జగదీశ్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అల్లిపెద్ది రాజు, నాయకులు నాగెండ్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- మునుగోడు : మండలకేంద్రంలో చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఈదశరత్‌బాబు,దోటి కరుణాకర్,గజ్జెల బాలరాజు,మారగోని అంజయ్య, యడవల్లి సురేశ్, ఐతగోని విజయ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.
- త్రిపురారం : మండలకేంద్రలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు దస్తగిరి, జంగిలి శ్రీనివాస్ పాల్గొన్నారు.
- మిర్యాలగూడటౌన్ : బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ అధ్వర్యంలో పట్టణంలోని నవోదయ, సైనిక్ స్కూల్ కోచింగ్ సెంటర్‌లో చిన్నారుల మధ్య కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహేశ్‌నాయుడు, పార్టీ మండలాధ్యక్షుడు చిన్నాల అంజి యాదవ్, బీఆర్ఎస్వీ మాడ్గులపల్లి మండలాధ్యక్షుడు తండు మహేశ్ పాల్గొన్నారు.
- నల్లగొండ రూరల్ : బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, సహాయకులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చల్లా కోటేశ్, లొడంగి గోవర్ధన్, నోముల క్రాంతి పాల్గొన్నారు.
- కేతేపల్లి : మండలంలోని భీమారం గ్రామంలో మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలోనాయకులు జి.నాగరాజు, సయ్యద్ ఫరీద్, జి.వెంకటయ్య పాల్గొన్నారు.

21న జిల్లా స్థాయి క్రికెట్ జట్టు ఎంపిక

మిర్యాలగూడ, జూలై 18: నల్లగొండ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో అండర్-25, 19, 16 క్రికెట్ జట్టు ఎంపికకు ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు నల్లగొండ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ నాయిని శ్రీనివాస్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21న పట్టణంలోని క్లియో స్పోర్ట్స్‌లో ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 21న మధ్యాహ్నం 1.30గంటలకు తమ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రం, స్కూల్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను తీసుకురావాలని, సొంత క్రికెట్ కిట్స్‌తో రావాలని తెలిపారు. వివరాలకు 94909 99316 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

తిప్పర్తి పీహెచ్‌సీ సందర్శన

నల్లగొండ సిటీ, జూలై 18 : తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి గురువారం సందర్శించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం పనితీరును రికార్డుల నమోదును అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

4 రోజులు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

త్రిపురారం, జూలై 18: మండలంలోని పెద్దదేవులపల్లిలో మరమ్మతుల కారణంగా నాలుగు రోజులుగా నీటి సరఫరా జరగదని మిషన్ భగీరథ గ్రిడ్ సబ్ డివిజన్ సూపర్‌వైజర్ నిరంజన్ సిన్హా తెలిపారు. శుక్రవారం నుంచి 22 వరకు మొత్తం 66 గ్రామాలకు సంబంధించి నీటి నిలిపివేస్తున్నట్లు, మాడ్గులపల్లి, నిడమనూరు, త్రిపురారం, తిరుమలగిరి(సాగర్) మండలాలకు చెందిన ప్రజలు సహకరించాలన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

నార్కట్‌పల్లి, జూలై 18 : మండలంలోని మాండ్ర గ్రామానికి చెందిన పంగ రాజు ఇటీవల గుండె పోటుతో మరణించారు. ఆయన బాల్య స్నేహితులు గురువారం రాజు కుటుంబానికి రూ.90 వేలు అందజేశారు.కార్యక్రమంలో అల్దాస్ మహేశ్, దొండ మత్స్యగిరి, మల్లెబోయిన మల్లేశ్, మేడి సురేశ్, మహేశ్, జానీ, లక్ష్మణ్, రాము, నరేశ్ పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

రామగిరి, జూలై 18: ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ హెచ్చరించారు. నల్లగొండలోని ఆ సంఘం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సంఘం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నేటికి ఇంకా నోట్ బుక్స్, దుప్పట్లు అందించలేదని దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య, ముస్కు రవీందర్, పావని పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

రుణమాఫీపై రైతుల సంబురాలు

- దేవరకొండలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్,
- చిట్యాల, నార్కట్‌పల్లిలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చందంపేట(దేవరకొండ), జూలై 18 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయాలు రుణమాఫీ ప్రకటించడంతో పలు మండలాల్లో సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ దేవరకొండ పట్టణ శివారు నుంచి రైతు వేదిక వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన రైతులందరికీ ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ జరుగుతుందని అన్నారు. అనంతరం రైతు వేదికలో రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, పీఏసీఎస్ చైర్మన్లు జాలె నర్సింహారెడ్డి, వేణుధర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, మాజీ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్, మాజి ఎంపీపీలు పాల్గొన్నారు.

దేవరకొండ: ట్రాక్టర్ నడుపుతూ అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

సాహసోపేత నిర్ణయం

చిట్యాల/ నార్కట్‌పల్లి: రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేయటం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి, చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో రైతు వేదికలో రైతులు, పార్టీ నాయకులతో సీఎం రుణామాఫీ ప్రకటనను తిలకించారు. అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగానే ఈ రుణమాఫీని అమలు చేస్తుదన్నారు. కాంగ్రెస్ పార్టీకి రైతులు రుణపడి ఉండాలన్నారు. అలాగే అన్ని ఆరు గ్యారంటీలను కూడ అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ ఎసిరెడ్డి దయాకర్‌రెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, ఏఓ గిరిబాబు పాల్గొన్నారు.

- మునుగోడు :మండల కేంద్రంలో చౌరస్తా నుంచి డప్పు వాయిద్యాల మధ్యలో ర్యాలీగా వెళ్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఏడీఏ ఎల్లయ్య అధికారులు. పాల్గొన్నారు.

రుణమాఫీ సంబురాలకు రైతులు దూరం

- మర్రిగూడ రైతువేదికలో ఖాళీ కుర్చీలు దర్శన

మర్రిగూడ, జూలై 18 : మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం వ్యవసాయశాఖ అధికారులు నిర్వహించిన రైతు సంబురాలకు రైతులు దూరంగా ఉన్నారు. దాంతో రుణమాఫీ పొందిన రైతులు కూర్చునేందుకు వేసిన కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. మండలంలో 2,419 మంది రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ జరగగా కనీసం 50మంది రైతులు కూడా సంబురాల్లో పాల్గొనలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగానికి ముందు ప్రసంగం తర్వాత కూడా ఖాళీ కుర్చీలే కనిపించాయి. రైతువేదికలో నిర్వహించే సంబరాల్లో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ లక్ష్యం నెరవేరలేదు. రైతులకు సమాచారం ఇచ్చి సమీకరించడంలో వ్యవసాయ అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.ఈ విషయమై వ్యవసాయ అధికారిని వివరణ కోరేందుకు నమస్తే తెంగాణ ఫోన్‌లో ప్రయత్నించగా ఫోన్ ఎత్తలేదు.



లయన్స్‌క్లబ్ కనగల్ కార్యవర్గం

లయన్స్ క్లబ్ ఆఫ్ కనగల్ కొత్త కార్యవర్గం

రామగిరి, జూలై 18: లయన్స్ క్లబ్ ఆఫ్ కనగల్ అధ్యక్షుడిగా ఎంజీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ నీలకంఠం శేఖర్ ఎన్నికయ్యారు. నల్లగొండలోని లయన్స్ క్లబ్ భవనంలోగురువారం జరిగిన ఎన్నికల్లో ఆయనను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా చీదేటి వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా నీలకంఠం సుధాకర్ ఇతర కార్యవర్గ సభ్యులను నియమించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు గోలి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి: టీపీయూఎస్

కొండమల్లేపల్లి, జూలై 18 : ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం(టీపీయూఎస్) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఇరుగు శ్రీరామ్, బొలిశెట్టి భిక్షపతి వివిద మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : జడ్పీ ఉన్నత పాఠశాలలో సభ్యత్వం అందిస్తున్న పెంటయ్య

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, జూలై 18 : గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నటు ్ల నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి గ్రామం లో రూ. 5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో మౌలిక వసతులైన సీసీ రోడ్డు, మురుగు కాల్వ నిర్మించనున్నట్లు ఇతర సమస్యలను తీర్చనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వెల్మి నేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, నాయకులు పిశాటి భీష్మారెడ్డి, గుడిపాటి లక్ష్మి నర్సింహ, బట్టు అయిలేశ్, జడల చినమల్లయ్య, కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, లింగస్వామి, పరమేశ్, కోనేటి కృష్ణ పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ, జూలై 18: ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతంరెడ్డి మాట్లాడుతూ సమ్మె కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. కార్యక్రమంలో బైరం దయానంద్, మహేశ్వరి, రమణకుమారి, పద్మ, గౌసియా, విఘ్నేశ్వరి, వసంత, జయ మ్మ, నాగలక్ష్మి, నిర్మల, జ్యోతి, మంగాయి, జానకమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

పార్థి ముఠాలోని మూడో వ్యక్తి అరెస్టు

- లక్ష రూపాయలు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ కొలను శివరాంరెడ్డి

నీలగిరి, జూలై 18 : హైవేలపై వరుస దొంగతనాలకు పాల్పడు తున్న అంతర్రాష్